క్లుప్తంగా

బార్ అసోసియేషన్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం


ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గం సభ్యులు

కొత్తగూడెంటౌన్: కొత్తగూడెం బార్ అసోసియేషన్ కార్యవర్గం శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ భాగం మాధవరావు, వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపీకృష్ణ, ట్రెజరర్‌గా చిన్నకృష్ణ, జాయింట్ సెక్రటరీగా కాసాని రమేష్, లైబ్రరీ సెక్రటరీగా ఎం.ప్రసాద్, క్రీడలు, సాంస్కృతికం ఉప్పు అరుణ్, లేడీ రిప్రెజెంటేటివ్‌గా ఏ.పార్వతి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ... అందరూ మాపై నమ్మకంతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని బార్ అసోసియేషన్‌ను మరింతగా పటిష్టం చేస్తామన్నారు.

'సీపీఎం' ఇంటింటి సర్వే

సింగరేణి(కొత్తగూడెం): ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలనే డిమాండ్‌తో కొత్తగూడెం పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించనున్నామని పార్టీ రాష్ట్ర నాయకుడు ఏజే రమేష్ అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని మంచి కంటిభవన్‌లో టౌన్ పార్టీ, మండల స్థాయి వర్క్‌షాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నందిపాటి రమేష్, జునుమాల నగేష్, జయశ్రీ, ఆవుల శ్రీరాములు, ఇందిర, నాగకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

జూలూరుపాడు: గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో స్థానిక ఎక్స్‌లెంట్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో గురుకుల పరీక్షలో సీటు సాధించిన విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అభినందించింది. 5వ తరగతి ప్రవేశానికి జరిగిన గురుకుల పరీక్షల్లో 60 మంది విద్యార్థులు సీటు సాధించినట్లు కరస్పాండెంట్ కృష్ణ ప్రసాద్, ప్రిన్సిపాల్ హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు, శివకుమారి, సరిత, అనిత, నవీనా, భాను, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన

జూలూరుపాడు: మండలంలోని పడమటనర్సాపురం (మాచినేనిపేట), జూలూరుపాడు క్లస్టర్ పరిధిలో పంట పొలాలను శుక్రవారం కొత్తగూడెం ఏడీఏ నరసింహారావు పరిశీలించారు. గురువారం రాత్రి కురిసిన వర్షానికి దెబ్బతిన్న పంటలను ఏఈఓలు నిర్వహిస్తున్న క్షేత్రస్థాయి పరిశీలనను ఆకస్మికంగా ఏడీఏ తనిఖీ చేశారు. మాచినేనిపేట, గుండెపుడి గ్రామాల్లోని వరి, మొక్కజొన్న పంటలను పరిశీలించిన ఆయన రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ దీపక్ ఆనంద్, ఏఈఓలు గోపీకృష్ణ, గౌస్, రైతులు పాల్గొన్నారు.

వేతనాల చెల్లింపులపై నిర్ణయం తీసుకోండి..

కొత్తగూడెంఅర్బన్: డీఎస్సీ–2008 నోటిఫికేషన్ ప్రకారం సెలెక్ట్ అయిన వారికి, సెకండరీ గ్రేడ్ టీచర్స్‌గా నియమితులైన వారికి వేతనాలు చెల్లింపు విషయంలో త్వరగా నిర్ణయం తీసుకొని చెల్లించాలని కోరుతూ సాధన సమితి సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం డీఈఓ వెంకటేశ్వరచారికి వినతిపత్రం అందజేశారు. మాట్లాడుతూ.. డీఎస్సీ–2008 అభ్యర్థులను ఎస్‌జీటీలుగా నియమించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఉపాధ్యాయులకు సంబంధించిన వేతనాల గురించి కూడా త్వరగా నిర్ణయం తీసుకొని చెల్లించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో డీఎస్సీ–2008 సాధన సమితి ఉపాధ్యక్షుడు మాలతిరెడ్డి, రాజ్‌కుమార్, ట్రెజరర్ రవి, సత్యరెడ్డి, లింగానాయక్, సభ్యులు పాల్గొన్నారు.

సహజ పానీయాలతో ఆరోగ్యం


మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

కొత్తగూడెంఅర్బన్: కూల్‌డ్రింక్స్ తాగొద్దని, సహజ పానీయాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రపంచం మొత్తంలో 2 కోట్ల టన్నుల రసాయనాలను కూల్‌డ్రింక్స్ రూపంలో ప్రజలు తాగుతున్నారని, వాటిల్లోని క్రిమిసంహారక విష పదార్థాలు ప్రజల ఆరోగ్యాలను దెబ్బ తీస్తున్నాయన్నారు. కొబ్బరినీళ్లు, మజ్జిగ, పానకం, పండ్ల రసాలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.వీరభద్రం, ఎస్.సాయిబాబు, ఎం.మోహన్‌రావు, సీహెచ్ తిరుపాలు, వెస్లీ, ఎల్.రాములు పాల్గొన్నారు.

చినుకు పడితే చెరువే..!

- వరదతో టేకులపల్లి సెంటర్‌లో సమస్య
- డ్రెయినేజీ వ్యవస్థ లేక జనం అవస్థలు

టేకులపల్లి: ఇల్లెందు – కొత్తగూడెం ప్రధాన రహదారి టేకులపల్లి సెంటర్ చినుకు పడితే చెరువుగా మారుతున్న దుస్థితి. టేకులపల్లి సెంటర్‌లో పక్కా డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం పడితే వరద నీరు పారుదల లేక రోడ్డుపైనే నిలిచి చెరువుగా మారుతోంది. గురువారం కురిసిన అకాల వర్షానికి టేకులపల్లి మండల కేంద్రం అతలాకుతలం అయింది. వచ్చిపోయే వాహనాల తాకిడితో వరద, బురద నీరు రోడ్డు పక్కన ఉన్న దుకాణాల్లోకి చేరుతోంది. దీంతో దుకాణదారులు నానా తంటాలు పడుతున్నారు. వరద వచ్చినప్పుడల్లా అప్పటికప్పుడు కచ్చా కాలువ తవ్వడం వరద నీటిని తొలగించడం చేస్తున్నారు. దీంతో వర్షం పడినప్పుడల్లా టేకులపల్లి సెంటర్ నివాసులు, వ్యాపారులు భయాందోళనతో గడపాల్సిన పరిస్థితి నెలకొంది. నేషనల్ హైవే ఉన్నందున ఇప్పట్లో పక్కా డ్రెయినేజీ


వర్షం పడితే వరద బురద నీటితో.. టేకులపల్లి సెంటర్

నిర్మాణం ఉండదని స్థానికులు అనుకుంటున్నారు. నేషనల్ హైవే నిర్మాణం అయ్యేంత వరకు ఈ ప్రాంత ప్రజలు, వ్యాపారులు వరద బురదతో సహవాసం చేయాల్సిందేనా.. అని చర్చ జరుగుతోంది.

టేకులపల్లి సెంటర్‌లో వరద, బురద నివారణకు గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నప్పటికీ వారికి స్థానికుల నుంచి పూర్తి స్థాయిలో సహకారం లభించడం లేదని సమాచారం.


సాధారణ రోజుల్లో టేకులపల్లి సెంటర్


మెడికల్ షాపులోకి చేరిన వరద నీరు


కచ్చా కాలువ తవ్విన దృశ్యం

అకాల వర్షానికి కూలిన వృక్షాలు

పాల్వంచ: పాల్వంచ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి భారీ వర్షాలు నేలకొరిగాయి. అలాగే, బస్టాండ్ ఏరియా, బాపూజీనగర్‌తో పాటు పాండురంగాపురం, తవిశలగూడెం గ్రామాల మధ్య విద్యుత్‌లైన్ తీగలు తెగిపడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో సీఈ మహేందర్, డీఈ నందయ్య, రూరల్ ఏఈ రవీందర్ ఆధ్వర్యాన సిబ్బంది తీగలపై, రోడ్డుపై పడిన చెట్లను తొలగించి సరఫరా పునరుద్ధరించారు.

తెల్లవారుజాము వరకు మరమ్మతులు

సూపర్‌బజార్(కొత్తగూడెం): కొత్తగూడెం పట్టణం, పరిసర ప్రాంతాల్లో గురువారం రాత్రి ఈదురు గాలులతో వర్షం కారణంగా పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగి పడగా విద్యుత్ లైన్లు తెగడంతో సర


విద్యుత్ లైన్లపై పడిన చెట్ల కొమ్మలను తొలగిస్తున్న సిబ్బంది

ఫరాకు అంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది గురువారం రాత్రి 10 గంటల నుండి శుక్రవారం తెల్లవారుజాము 3గంటల వరకు మరమ్మతులు నిర్వహించి సరఫరాను పునరుద్ధరించారని ఏడీఈ పిహేమచంద్రబాబు తెలిపారు.

ప్రైవేట్ ట్యాక్సీ సంస్థలను నిషేధించాలి


మాట్లాడుతున్న జమలయ్య

సూపర్‌బజార్(కొత్తగూడెం): ఆటో డ్రైవర్ల జీవనంపై పెను ప్రమాదం సృష్టిస్తున్న ప్రైవేట్ ట్యాక్సీ సంస్థలైన ఉబర్, ఓలా, ర్యాపిడోలను తక్షణమే కొత్తగూడెంలో నిషేధించాలని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్య డిమాండ్ చేశారు. స్థానిక శేషగిరిభవన్‌లో శుక్రవారం అన్ని ఆటో అడ్డాల అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రైవేట్ సంస్థలను రద్దు చేయాలనే డిమాండ్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలంటే వందలాదిమంది ఆటో డ్రైవర్లతో కొత్తగూడెంలో భారీ ర్యాలీ నిర్వహించాలన్నారు. దీనిలో భాగంగా ఈనెల 8న జిల్లా కేంద్రంలో పెద్దఎత్తున నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. బత్తుల సత్యనారాయణ, మర్రి కృష్ణ, ఆరెల్లి కృష్ణ, మంద గోవర్ధన్, రామ్‌రాజు, చింటూ, సమ్మయ్య, ప్రవీణ్, బాబు, జానీవియా, ఈశ్వరయ్య, సదానందం పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయండి..

ఇల్లెందు: కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు గుప్పించి అధికారం చేపట్టిన తర్వాత ఆరు గ్యారంటీలు అమలును విస్మరించిందని సీపీఎం రాష్ట్ర నాయకుడు ఏజే రమేష్ అన్నారు. శుక్రవారం ఇల్లెందులో సీపీఎం మండల స్థాయి వర్క్ షాప్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అమలు చేస్తున్నట్లు ప్రకటించిందని, ఏడాది గడిచినా పాలనలో ముందడుగు వేయటం లేదన్నారు. ఆరు గ్యారంటీల అమలు, సంక్షేమ పథకాలు, ఇతర సమస్యలపై అధ్యయన యాత్రను నిర్వహించాలని సీపీఎం నిర్ణయించిందన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డు, గ్రామ స్థాయిలో ఈ అధ్యయనం సాగుతుందన్నారు. సీపీఎం నేతలు ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తారని తెలిపారు. గడిచిన ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించి అమలు చేసిన పథకాలు



మాట్లాడుతున్న రమేష్

ఎలా ఉన్నాయో తేటతెల్లం అవుతుందన్నారు. ఈ సర్వే అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉంటుందన్నారు. ప్రజలంతా బాగస్వామ్యం కావాలని కోరారు. ఈ వర్క్ షాప్‌లో ఎస్‌ఏ నబీ, ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మోహన్‌రావు, సుల్తానా, మాదారపు వెంకటేశ్వర్లు, ఆలేటి సంధ్య, సర్వాణ్, మరియా, వెంకటమ్మ, సత్యనారాయణ, వజ్జా సురేష్, వెంకన్న, సుజాత, సంతోష్ పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో కలిపి అన్యాయం చేయొద్దు

సుజాతనగర్: సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలను కొత్తగూడెం కార్పొరేషన్‌లో కలిపి పేదలకు అన్యాయం చేయొద్దని కార్పొరేషన్ విలీన వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు కార్పొరేషన్ విలీన వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో సుజాతనగర్‌లో శుక్రవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ కన్వీనర్ కున్సోత్ ధర్మా మాట్లాడుతూ... కార్పొరేషన్‌లో విలీనం కానున్న ఏడు గ్రామ పంచాయతీల్లో సుమారు ఐదు వేల మంది వ్యవసాయ కూలీలు ఉన్నారని, వీరంతా 100 రోజుల పని ఆధారంగా జీవిస్తున్నారని తెలిపారు. కార్పొరేషన్ మూలంగా 100 రోజుల పని పోతోందని, పన్నులు పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలుగా ఉన్న ఏడు గ్రామాలను ఎలాంటి సభలు నిర్వహించకుండా కార్పొరేషన్‌లో విలీనం చేయడం తగదన్నారు. ఇప్పటికైనా విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్, కాట్రాల తిరుపతిరావు, గండమాల భాస్కర్, నర్రా శివరామకృష్ణ, బచ్చలకూర శ్రీనివాస్, నల్లగొపు పుల్లయ్య, చింతాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యకు ప్రోత్సాహం


నూతన దుస్తులతో విద్యార్థినులు

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న బాలికలను ప్రోత్సహించేలా ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాళ్ ప్రత్యేక పథకాన్ని నిర్వహిస్తున్నారు. పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ, తొలిమెట్టు (ఎఫ్ఎల్ఎన్) సామర్థ్యాలను సాధించిన బాలికలను గుర్తించి వారిని ప్రోత్సహించేలా నూతన దుస్తులను బహూకరిస్తున్నారు. బాలిక చదువు ముఖ్యమని, ఒక బాలిక బాగా చదివితే భవిష్యత్‌లో తన కుటుంబాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తుందన్నారు. తల్లిదండ్రులు బాలికా విద్యకు విధిగా ప్రాముఖ్యత ఇవ్వాలని కోరారు.

సన్న బియ్యంతో పేదల్లో సంతోషం

ఇల్లెందు: ప్రభుత్వం పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని, పేదలంతా సంతోషంగా ఉన్నారని వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు. శుక్రవారం నీటిపారుదల, పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయం నుంచి మంత్రితో ఎమ్మెల్యే మాట్లాడారు.

వితరణ

కొత్తగూడెంఅర్బన్: లక్ష్మీదేవిపల్లి మండలం గట్టుమళ్ల పంచాయతీ గంగమ్మ కాలనీ అంగన్‌వాడీ కేంద్రానికి టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నదీమ్, యాసిన్ వారి ఆర్థిక సహకారంతో రంజాన్ పండగను సందర్భంగా శుక్రవారం 30 కుర్చీలను ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీప్రసన్న చేతులమీదుగా అందజేశారు.

ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

కొత్తగూడెంఅర్బన్: లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారి హాజరై మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పి.కృష్ణయ్య, హెచ్ఎం ఎస్.శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

హెచ్ఎం మృతి

ఇల్లెందురూరల్: 21పిట్ ఉన్నత పాఠశాల హెచ్ఎం ఆవుదుర్తి యాదమ్మ (50) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. ఆమెకు భర్త విశ్వనాథం ఉన్నారు. యాదమ్మ మృతి పట్ల ఎంఈఓ స్వామి, పలు ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు సంతాపం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

సూపర్‌బజార్(కొత్తగూడెం): పాతకొత్తగూడెం 11 కేవీ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూలీలైన్, గాజుల రాజం బస్తీ, హనుమాన్ బస్తీ, బూడిదగడ్డ, సాయినగర్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

మంత్రి సీతక్క తొలి సంతకానికి విలువ లేదా?

సూపర్‌బజార్(కొత్తగూడెం): సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 రోజుల సమ్మె నిర్వహించగా ముఖ్యమంత్రి కేసీఆర్, సంబంధిత శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ నాలుగు వేల మినీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా ప్రమోట్ చేస్తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ ఇచ్చి అనుమతి పొందినట్లు చెప్పారు. ఈలోగా ఎన్నికల కోడ్, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఐసీడీఎస్ మంత్రిగా సీతక్క ప్రమాణం చేసి తొలి సంతకం మినీ అంగన్‌వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా ప్రమోట్ చేసి జీఓ ఇచ్చి ఆ తరువాత ఉద్యోగోన్నతి పొందిన వారికి మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రమోషన్ కాపీలు అందించారని తెలిపారు. పెరిగిన వేతనం నాలుగు నెలల పాటు రూ.7,650 నుంచి


ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

రూ.13,650కి పెంచి, గత పది నెలలుగా మళ్లీ సగం జీతం రూ.7,650 ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మంత్రి సీతక్క తొలి సంతకానికి ప్రభుత్వంలో విలువ లేదా అని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్ వేతనాలు, ఏరియర్స్‌తో పాటు ప్రతీనెల పెరిగిన గౌరవ వేతనం అమలు చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో అంగన్‌వాడీలు గోనె మణి, రెడ్డి అరుణ, విజయ, సరస్వతి, భారతి, నీరజ, వినోద, లలిత, సరోజిని తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రోడ్లపై సీసీ కెమెరాల నిఘా

ఇల్లెందు: ఇల్లెందు పట్టణంలో ప్రధాన రహదారుల వద్ద సీసీ నిఘాను కట్టుదిట్టం చేశారు. ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో పోలీసులకు విచారణ సులభతరం అయ్యేలా సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశానుసారం డీఎస్పీ చంద్రభాను సూచనతో సీఐ బత్తుల సత్యనారాయణ సీసీ కెమెరాల ఏర్పాటుకు రూపకల్పన చేశారు.

పట్టణంలోని వ్యాపారులు, కూరగాయల మార్కెట్ సహకారంతో 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే గతంలో సింగరేణి– మున్సిపల్ అనుసంధానంతో 52 సీసీ కెమెరాలు ఉన్నాయి. మొత్తం 84 సీసీ కెమెరాలు పట్టణాన్ని చూస్తున్నాయి. ఇక పట్టణానికి వచ్చిపోయే వాహనాల


కెమెరాల కవరేజీను పరిశీలిస్తున్న డీఎస్పీ చంద్రభాను, సీఐ సత్యనారాయణ

వివరాలు క్షణాల్లో తెలిసే అవకాశం ఉంది. డీఎస్పీ కార్యాలయంలో సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం..


మాట్లాడుతున్న సతీష్‌కుమార్

కొత్తగూడెంఅర్బన్: ప్రజాస్వామ్య పరిరక్షించేందుకే జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం అని కోఆర్డినేటర్, టీజీటీఎస్ కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ మీడియా చైర్మన్ మన్నే సతీష్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఏఐసీసీ, పీసీసీ జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు కొత్తగూడెంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైల్వేస్టేషన్ సెంటర్‌లోని మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, పోస్టాఫీస్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీపీసీసీ సభ్యుడు జేబీ శౌరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సతీష్‌కుమార్ మాట్లాడుతూ... పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తుందన్నారు. దేశంలో రాజ్యాంగం అములులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గాంధీ, అంబేద్కర్ ఆశయాలను, సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ గౌస్ మొయినుద్దీన్, మహమ్మద్ ఖాన్, కొత్వాల శ్రీనివాసరావు, మండే వీర హనుమంతురావు, చింతలపూడి రాజశేఖర్, ఆంతోటి పాల్, కోనేరు చిన్ని, ఏనుగుల అర్జున్‌రావు, ఆళ్ల మురళీ, కాసుల వెంకట్, ఎంఏ రజాక్, చీకటి కార్తీక్, అజ్మీర సురేష్, తోట దేవీప్రసన్న, శ్రీనివాస రెడ్డి, హరిసింగ్, పోయిన భద్రం, తంగేళ్ల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవనంలోనే రేషన్ పంపిణీ చేయాలి

ఇల్లెందురూరల్: రేషన్‌షాపు నిర్వహణ కోసం ప్రభుత్వం నిర్మించిన భవనంలో బియ్య పంపిణీ చేయాలని కోరుతూ మండలంలోని వేములవాడ గ్రామ మహిళలు శుక్రవారం తహసీల్ ఎదుట ధర్నా చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కల్తి సుభద్ర మాట్లాడుతూ.. చల్లసముద్రం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మూడు గ్రామాలు ప్రస్తుతం రేషన్‌షాపు నిర్వహిస్తున్న ముకుందాపురానికి దూరంగా ఉన్నాయని, ప్రతీనెల రేషన్ తెచ్చుకునేందుకు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు స్పందించి రేషన్‌షాపును ప్రజలకు అనుకూలంగా ఏర్పాటు చేసే వరకు రేషన్


తహసీల్ వద్ద ధర్నా చేస్తున్న మహిళలు

బియ్యం తీసుకోమని తెలిపారు. గురవమ్మ, భద్రమ్మ, లక్ష్మి, సుమ, రాములమ్మ, అపర్ణ, కళ్యాణి, సీత, ముత్తమ్మ, వరలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయా బదిలీ అక్రమం


ఆందోళన చేస్తున్న కోయకాలనీ మహిళలు

జూలూరుపాడు: మండల కేంద్రంలోని ఓ అంగన్‌వాడీ ఆయా విధులకు రాకుండానే హాజరు వేయడాన్ని వ్యతిరేకిస్తూ ఎస్సీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం–2 ఎదుట శుక్రవారం మహిళలు ఆందోళనకు దిగారు. వెంగన్నపాలెం అంగన్‌వాడీ కేంద్రం–2లో పని చేస్తున్న ఆయా వరలక్ష్మిని జూలూరుపాడు అంగన్‌వాడీ కేంద్రం–4కు బదిలీ చేశారు. ఈ బదిలీ అక్రమమంటూ వారం రోజుల క్రితం జూలూరుపాడు(కోయకాలనీ) అంగన్‌వాడీ కేంద్రం–3 ఎదుట అదే కాలనీకి చెందిన మహిళలు నిరసనకు దిగడంతో బదిలీ వ్యవహారంపై సమగ్ర విచారణ జరుపుతామని సీడీపీఓ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఆ వివాదం పరిష్కారం కాకుండానే అంగన్‌వాడీ కేంద్రం–4లో ఆయా వరలక్ష్మి పని చేస్తున్నట్లు ఎలా వేస్తారని ఇన్‌చార్జ్ అంగన్‌వాడీ టీచర్ నీలను మహిళలు ప్రశ్నించారు. అంగన్‌వాడీ కేంద్రం–2 టీచర్ నీల అంగన్‌వాడీ కేంద్రం–4కు ఇన్‌చార్జ్‌గా వ్యవహరిస్తోంది. అధికారుల ఆదేశాలతో ఆయా వరలక్ష్మి హాజరైనట్లు యాప్‌లో హాజరు వేసినట్లు చెప్పింది. దీంతో సీడీపీఓకు మహిళలు ఫోన్ చేసి విషయాన్ని వివరించి, ఆందోళన విరమించారు. ఈ విషయంపై ఐసీడీఎస్ చంద్రుగొండ ప్రాజెక్టు సీడీపీఓ సలోమిను వివరణ కోరగా... సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయండి..

జూలూరుపాడు: గ్రామ పంచాయతీ కార్మికుల మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాల్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పడమటనర్సాపురం గ్రామంలో జరిగిన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలో సుమారు 60 వేల మంది జీపీ కార్మికులు మల్టీ పర్పస్ విధానంలో పని చేస్తున్నట్లు చెప్పారు. నెలకు రూ.9,500 మాత్రమే జీతం ఇచ్చి జీపీ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు.

జీఓ 60 ప్రకారం రూ.22,500 ఇవ్వాలన్నారు. ఏప్రిల్ 5న నారాయణపేట జిల్లా కేంద్రంలో జరగనున్న రాష్ట్ర మహాసభకు జీపీ కార్మికులు పెద్దఎత్తున తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో బానోత్ ధన్వంతరావు, రాయల సిద్ధు, నాగు, వినోద్, రజనీ, నరసింహారావు, రాంబాబు, వెంకటేష్, ఈరు, మురళీ, సురేష్, సంజీవరావు, సేవ్యా, నవీన్, రామకృష్ణ, సుజాత, కళావతి, పరంగిణి, పాల్గొన్నారు.


మాట్లాడుతున్న గోపాల్‌రావు